అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 27 అక్టోబర్ 2022 పేజీలు : 04

# అభివృద్ధిని విస్మరించిన చరిత్ర టీడీపీది

- సీఎం జగన్ చొరవతో నగరంలో రూ.600 కోట్లతో అభివృద్ధి పనులు - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



గడపగడప కార్యక్రమంలో మహిళతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

అనంతపురం నగర అభివృద్ధిని ఐదేళ్ల టీడీపీ పాలనలో పూర్తిగా విస్మరించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకరామిరెడ్డి విమర్శించారు. నగరంలోని 18వ డివిజన్‌లో బుధవారం స్థానిక కార్పొరేటర్ ముంతాజ్‌బేగంతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున ్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన అంచనాలను రూపొందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీనేతలు ఎన్నికలకు ముందు నగరాభివృద్ధికి అవి చేస్తాం, ఇవి చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలన్నింటినీ పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో ఆర్థిక వనరుల కోసం టీడీపీ నేతలు వర్గాలుగా విడిపోయి పోట్లాడుకున్నారు తప్పా నగరాభివృద్ధికై ఏనాడూ పాటు పడలేదన్నారు. అయితే టీడీపీనేతల తీరుతో విసిగి పోయిన నగర ప్రజలు మొన్నటి ఎన్నికల్లో తమను ఆశీర్వదించి అధికారం అప్పగించారన్నారు. ప్రజా నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో మూడేళ్ల పాలనలోనే అనంతపురం అనగరంలోని రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల నమ్మకాన్ని నిజం చేశామన్నారు. నగరాభివృద్ధి చేపట్టాము కాబట్టే అనంతపురం నగర పాలక చరిత్రలోనే 48 స్థానాల్లో వైసిపి అభ్యర్థులను ఆశీర్వదించడంతోపాటు టీడీపీకి ఒక్క సీటు కూడా లేకుండా చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో చేసిన తప్పులు పునరావృతం కాకుండా ఉండాలని, అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్దే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని, ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి సంక్షేమాన్ని రాష్ట్రంలో చేపడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతోపాటు పలువురు కార్పొరేటర్లు, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి వికేంద్రీకరణపై మాట్లాడే నైతికత సీఎం జగన్‌కు లేదు

- రాయలసీమలో రూ.75వేల కోట్ల అభివృద్ధి పనులు చేశాం
- పవన్ కళ్యాణ్‌తో కలిసి మాట్లాడుకుంటాం - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

**అనంతపురం సిటీ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

అధికార వికేంద్రీకరణ గురించి మాట్లాడే నైతిక హక్కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో బుధవారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్దన్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 8 ఏళ్ల పాలనలో అన్ని ప్రాంతాల అభివృద్ధికై కేంద్రం నుంచి అత్యధికంగా నిధులు కేటాయించారన్నారు. అసలైన అభివృద్ధి వికేంద్రీకరణ కేంద్ర ప్రభుత్వం చేసి చూపిస్తోందని అందులో భాగంగానే రాయలసీమలోనే రూ.75వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేపట్టామని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కరెంటు కొరత లేకుండా రూ.5,600 కోట్లతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికై కేంద్రం కేటాయిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులకు ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తోందని ఆయన విమర్శించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడిన అంశాలపై కూర్చుని మాట్లాడుకుంటామని ఆయన పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్ మూడు పెళ్లిళ్ల విషయం గురించి బిజెపి మాట్లాడబోదని, వ్యక్తిగత విషయాలలో తాము జోక్యం చేసుకోబోమని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటుకు బిజెపి కట్టుబడి ఉందన్నారు. రాజధాని అంటే టిడిపి, వైసీపీ ప్రభుత్వాలకు ఆదాయ వనరులుగా మారిందని విమర్శించారు. మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరి బిజెపిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పలు కార్యక్రమాల్లో పాల్గొన బోతున్నారని పేర్కొన్నారు. అనంతపురం నగరంలో వరదల వల్ల అనేక మంది తీవ్రంగా నష్టపోయారని అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని రాష్ట్ర ప్రభుత్వం కనీసం వీరిని ఆదుకునే చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. బిజెపి ప్రభుత్వం పాలనలోనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో కుటుంబ పాలన వల్ల అభివృద్ధి కుంటు పడుతోందని ఆయన విమర్శించారు. విలేకర్ల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి నేతలు లలిత్‌కుమార్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



సోము వీర్రాజును సత్కరిస్తున్న బిజెపి నేతలు

# జగన్ పాలనలో బిసి వర్గాలు తీవ్ర దోపిడికి, పీడనకు గురవుతున్నారు..

-మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వెనుకబడిన వర్గాల వారు తీవ్ర దోపిడికి, పీడనకు గురవుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు ప్రాధాన్యత, మంత్రి పదవులు, ఇచ్చామని వైసీపీ ప్రభుత్వం ప్రగల్బాలు పలుకుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇటు పాలనలో, అటు పార్టీలో బీసీలకు నిజమైన భాగస్వామ్యం లేనే లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రానికి ముగ్గురు రెడ్లకు రాసిచ్చారని దుయ్యబట్టారు. విజయసాయిరెడ్డి, వైవి.సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో పాలన సాగుతోందన్నారు. ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ వీళ్ల మాటే చలామని అవుతున్న నేపథ్యంలోబిసిలకు రాజ్యాధికారంలో భాగసామ్యం ఎక్కడుందో చెప్పాలని జగన్‌రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. రెడ్డి రాజ్యంలో బిసిల మాట చెల్లుబాటు అయ్యే పరిస్థితి ఉందన్నారు. మూడేళ్ల జగన్‌రెడ్డి ఏలుబడిలో బిసిలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గించడంతోపాటు కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి అడుగడుగునా వైసీపీ ప్రభుత్వం బిసిలకు ద్రోహం చేస్తోందన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన బిసి కార్పొరేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాల నిరుద్యోగులకు రాయితీ రుణాలు, రైతులకు సబ్సిడి కింద ట్రాక్టర్లు ఇచ్చే అవకాశం



ఉందా..అంటూ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. బిసిలకు ఉపయోగం లేని కార్పొరేషన్లుఎందుకని నిలదీశారు. అడుగడుగునా బిసిలను వంచిస్తూ, నమ్మకద్రోహం చేస్తూ బిసిల సభల ద్వారా ఏమి ఉపయోగం ఉందో చెప్పాలని ప్రశ్నించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు 8మంది బిసిలకు మంత్రి పదవులు ఇచ్చి వారికి స్వేచ్ఛ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వారికి కేటాయించిన శాఖల్లో పూర్తిగా సదరు మంత్రుల ఆదేశాలతో నిర్ణయాలతో పన్నులు జరిగేవన్నారు. జగన్‌పాలనలో ఉన్న బిసి మంత్రులు వాళ్ల శాఖలకు సంబంధించిన స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నారా.. అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయం, పరిపాలన రెడ్ల చుట్టూనే జరుగుతోందన్నారు. బిసిలకు సంబంధించిన సమావేశాల్లో సజ్జల రామకృష్ణరెడ్డి నిర్ణయాలు తీసుకోవడం, ధర్మోపదేశాలు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. బిసిల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డికి సమాధానం చెప్పడానికి రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన బిసిలు సంసిద్ధమవుతున్నారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో బిసిలకు వివిధ రూపాల్లో జరుగుతున్న అన్యాయంపై, తమప్రమేయం లేకుండా తీసుకుంటున్న నిర్ణయాలపై బిసి మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. వాల్మీకి/బోయల ఎస్టీ జాబితాకు సంబంధించి ఏక సభ్య కమిషన్‌ను కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి తదతర రెడ్ల కనుసన్నల్లో నియమించడం బిసిల గొంతు కోయడమే అవుతుందన్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి సంబంధించిన మంత్రి గుమ్మనూరు జయరాం, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ గిరిజమ్మలను ఏకసభ్య కమిషన్ నియామకం విషయంలో కనీసం పలకరించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో రెడ్ల పెత్తనం ఎలా జరుగుతుందో ఈ సంఘటనే పెద్ద ఉదాహరణగా భావించవచ్చు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా, ఎంపిగా ఉన్న బిసి నాయకులు అంతా ఉత్సవ విగ్రహాల్లా ఉన్నారన్నారు. బిసిలకు అసలు సిసలైన రాజకీయ వేదిక తెలుగుదేశమన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే బిసిలు గర్వంగా తలెత్తుకుని తిరగగలరని తెలిపారు. బిసిల ద్రోహి, బిసిలను రాజకీయంగా, ఆర్థికంగా అణచివేస్తున్న జగన్‌ప్రభుత్వాన్ని గద్దె దించడానికి బిసిలందరూ ఏకాభిప్రాయంతో ఉన్నారని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# రెండవసారి కూడా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి

- జోస్యం చెప్పిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి - 6 వేల కోట్లతో పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి

**కొత్తచెరువు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కులమతాలు, పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని, రాబోవు ఎన్నికల్లో విజయఢంకా మోగించి రెండవ సారి కూడా ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పగ్గాలు చేపడతారని పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జోష్యం చెప్పారు. కొత్తచెరువు మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీలో ఎర్రబల్లి, అప్పలవాండ్లపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇళ్ళిళ్ళు తిరుగుతూ మహిళలను, ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా? సమస్యలు ఏమైనా ఉన్నాయా? అంటూ అరా తీసి సమస్యలు ఉంటే అప్పటికప్పుడు పరిస్కరించేందుకు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. అనతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంను రూ.6 వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు. ఎన్‌హెచ్ 342 జాతీయ రహదారి ముదిగుబ్బ నుండి బుక్కపట్నం వరకు రెండువరుస రహదారిని, బుక్కపట్న నుండి కోదూరు చెక్‌పోస్టు వరకు 4 వరుసల రహదారిని రూ.1750 కోట్ల రూపాయలతో నిర్మాణపనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. నవంబర్ 15న పుట్టపర్తి నుండి ఆరువరుసల రహదారికి గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలియజేశారు. 193 చెరువులకు హంద్రీనివా సుజల స్రవంతి ద్వారా కృష్ణాజలాలు అందించి రైతులు పంటలు సాగు చేయడానికి త్రాగునీటికి కొరత లేకుండా చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 36 వేలకు పైగా జగనన్న ఇళ్ళను ప్రారంభించినట్లు తెలిపారు. వాటిలో మొదటి దశలో 9 వేలు, రెండవ దశలో 14 వేలు, మూడవ దశలో మరో 13 వేల ఇళ్ళు ఇవ్వబోతున్నామని, ఇప్పటికే దాదాపు 50 శాతం ఇళ్ళు నిర్మాణంలో ఉన్నట్లు ఆయన తెలిపారు. జగనన్న ఇళ్ళ నిర్మాణంతోనే వేలాది మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఇళ్ళకు కూడా తాము బిల్లులు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు. శ్రీరాముని పాలన చూడలేదు కానీ,రాజన్న రాజ్యం స్థాపన జగనన్నకే సాధ్యమౌతుందన్నారు.



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో ఎంపిపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, సర్పంచ్ గీతాబాయి, యర్రపల్లి తిప్పారెడ్డి, రామచంద్ర, మహిళా మండలి అధ్యక్షురాలు సాయిలీల, కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అందమైన ట్యాంక్ బండ్..

# వ్యర్థాలమయం.. దుర్గందమయం

- అటుగా వెళ్లే..వ్యాయామం.. వాకర్స్‌కి భరించలేని వాసన - ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుంటే.. ఉపయోగకరం



చికెన్ వ్యర్థాలతో రంగు మారిన చెరువు జలాలు



చెరువులో వేసిన చికెన్ వ్యర్థాలు

**అనంతపురం టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

అందమైన ట్యాంక్ బండ్ రహదారి దుర్గంధం వెదజల్లుతోంది. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నుంచి ముసలమ్మ కట్ట వరకు గల ట్యాంకు బండ్ రోడ్డు అందంగా అటు వైపు ఇటువైపు పచ్చని చెట్లతో అనం తపురం వాసులకు ఆహ్లాదకరమైన వాతా వర ణం ఉంది. ఈ ట్యాంకు బండ్ రహదారిపై ఉదయం నడక కొనసాగిం చడాని కి చాలా మంది పట్టణ వాసులు ఈ రహదారిని ఎంచుకున్నారు. అయితే పట్టణంలోనిచికెన్ సెంటర్ల యజమానులు చికెన్ వ్యర్థాలను ట్యాంకు బండ్ అనుకుని ఉన్న అనంతపురం చెరువులో వేస్తున్నారు. దీంతో ఉదయాన్నే వ్యా యామం, నడక కొనసాగించే పట్టణ వాసులకు అక్కడికి వెళ్లాలంటే భయం కరమైన ముక్కుపురాలదిరే దుర్గంధం వారిని వెంటాడు తోంది. వీటితెసాటు వివిధ షాపులలో చెత్త సేకరణ సరిగా చేయకపోవడంతో బార్బర్ షాపులు తదితర వ్యర్థాలను అనేకం వేస్తుండటంతో పూర్తిగా కలుషితమై పోయింది. దీంతో ఆ రోడ్డులో నడక కొనసాగించలేకపోతున్నారు. అలాగే ట్యాంక్ బండ్ మీద ప్రయాణం చేసే ద్విచక్ర వాహన దారులు లారీలు, జీపులు ఇతర వాహనాల్లో ప్రయాణజంచే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ట్యాంకు బండ్ రోడ్డు కూడా మోకాళ్ల లోతు గుంతలు పడి ట్యాంకు బండ్ రోడ్డు చాలా అధ్వానంగా తయారైంది. దీంతో ప్రయాణికులు ప్రజలు విసుగు చెందుతున్నారు. దీంతో పాటు ప్రధానంగా చెరువులోనే జలాలు విషతుల్యంగా మారుతున్నాయి. దీతోపాటు భూ గర్భ జలాలు విషతుల్యంగా మారే ప్రమాదం ఉందని పట్టణ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అలాగే చికెన్ వ్యర్థాలు రోజురోజుకు విప రీతమైన దుర్గంధం వెదజల్లు తుండటంతో చెరువుకట్ట కింద నివాసమున్న కు టుంబాల వారు అనారోగ్యం పాలు అవుతూన్నమని బా ధాతప్త హృదయాలతో ఈ విషయాలను ఎవరికి చెప్పుకో వాలని ఆవేదన చెందుతున్నారు. అసల తాగు నీరు దొరకని పరిస్థితుల్లో తమ ఇంటి పరి సరాల్లో వేసుకున్న బోర్ల నీటిలో ఫ్లోరైడ్ శాతం పెరిగి పోయిం దని దీంతో ఈ బోర్లలో నీళ్ల తాగడానికి అసలు పనికి రావడం లేదని ప్రజలు బాధ పడుతున్నారు. అలాగే మున్సిపల్ కార్పోరేషన్ వారు సప్లై చేస్తున్న తాగునీరు సరిగా లేదని తాగడానికి ఇబ్బందిగా ఉందని మున్సిపల్ కార్పోరే షన్ సప్లై చేసే మీరు రంగు మురికిగా ఉందని ఈ పరిస్థితుల్లో పట్ట ణంలోని మినరల్ వాటర్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరిస్తోందని ఈ నీరు కూడా తాగడానికి ఆరోగ్యపరంగా మంచిది కాదని నీటిలో ఉండాల్సిన మినర ల్స్ లేకుండా సప్లై చేస్తున్నారని అవే నీరు ఆటోలలో ట్యాంకులలో తెచ్చి బిందె నీరు 20 రూపాయలు ప్రకారం అమ్మకాలు జోరుగా సాగిస్తున్నారని ఈ నీరే దిక్క వుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థి తు ల్లో పట్టణానికి ఆశాకిరణంగా ఉన్న చెరువులు జలాలు కూడా ఈ చికెన్ వ్యర్థాలతో విషతు ల్యం అవుతోందని ప్రజలు వాపోతున్నారు. కనుక మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు చెరువులో చికెన్ వ్యర్థాలు వేయకుండా చెరువు జలాలను కాపాడుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.



చికెన్ వ్యర్థాలను తినడానికి వచ్చిన కాకులు

# అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నేత పిజెఆర్ - రక్తదానం మహాపుణ్య కార్యక్రమం.. పెరుమాళ్ల జీవానందరెడ్డి



జితేంద్ర గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి



పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్‌ను కట్ చేస్తున్న జితేంద్రగౌడ్

**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో**

గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్ర గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతపుంర జిల్లా గుంతకల్లు నియోజకవర్గం తేదేపామాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ డెబ్బైవ జన్మదిన వేడుకలు గుంతకల్లు పట్టణం తెలుగు దేశం పార్టీ కార్యాల యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి, పిజెఆర్ అభి మానులు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని జీవానం దరెడ్డి చేతుల మీదుగా జితేంద్ర గౌడ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదా న శిబిరం ఏర్పాటు చేయడంతో పండుగవాతావరణం నెలకొంది. పెరుమాళ్ల జీవాన ందరెడ్డి మాట్లాడుతూ.. జితేంద్రగౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ శివుని కృపాకటాక్షాలతో నూరేళ్లు అష్టైశ్వర్యాలు, ఆరోగ్యంతో ఉండాలని మునుముందు మంచి పదవులు రావాలని కోరుతున్నానన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో జితేంద్ర సేవలు మరువలేని వన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం మహాపుణ్య కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా మాజీ జడ్పిటిసి దాసరి లక్ష్మికాంతమ్మ, ఆదిరెడ్డి, తెలు గు యువత జిల్లాప్ర ధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, లక్ష్మికాంతరె డ్డి, రామలింగారెడ్డి, మారుతి వరప్రసాద్‌రెడ్డి, శ్రీరాములు, రామారావు, సాకె గోవిందు, సంజీవ, జయరాంరెడ్డి, నాగిరెడ్డి, శివ, హరికృష్ణరెడ్డి, టీ స్థాల్ మున్నా, నరేష్, హరీష్, సూర్యనారాయణరెడ్డి, నరేంద్ర, ఓబుళపతి, ఓబు లేసు, రవీంద్రనాథ్‌రెడ్డి, పరశురామ్, అన్నమయ్య, శివరామిరెడ్డి, తురక పల్లి హనుమంతరెడ్డి, నాగిరెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నారా యణరెడ్డి, విజయ భాస్కర్, డా.మక్బూల్, బాలమురు గన్‌రెడ్డి, టీ.స్టా ల్ మునా ్న, చాంద్‌బాషా, హరీష్, సుధాకర్, నరేష్, సునీల్, సుం కిరెడ్డి, నిరంజన్, శివ, పాలాక్షిరెడ్డి, వడ్డె రాము, పాపోడు రామకృష్ణ, బెస్త హరి, కిరణ్, గోపి, వి.లోకనాథ్, ప్రకాష్, శేషానందరెడ్డి, రమేష్, అశోక్ తది తరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

04ATP26_04ATP26.qxd 26-10-2022 PM 11:08 Page 1



## జిల్లాలోని జోగిని, బసివినులకు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు జిల్లా పోలీసుశాఖ, ఆర్డిటి సంయుక్త చేయూత

### - నిత్యాసర సరుకులు అందించిన వైనం - ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరించిన ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురంక్రైం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

జిల్లాలోని జోగిని, బసివినులకు, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు జిల్లా పోలీసుశాఖ, ఆర్డిటి సంయుక్త చేయూతను అందించారు. అందులో భాగంగా అర్హులైన 220 కుటుంబాలకు ఆర్డిటి సౌజన్యంతో 6 నెలలకు సరిపడా 9 రకాల నిత్యావసర సరుకులు ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి, ఆర్డిటి మహిళా సాధికార విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్‌లు (30 కిలోల బియ్యం, 10 కిలోలల రాగులు, 4 కిలోల కందిబేడలు, 4 కిలోలల గోధుమలు, 5 లీటర్లమంచి నూనె, 4 సబ్బులు, 2 కిలోల పెసలు, 2 కిలోల బెల్లం, అరకొలో ఎండు మిర్చి) అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహణ, శతాబ్దాలు క్రితం ఏర్పరుచుకుని అనాదిగా కొనసాగిస్తోన్న జోగిని, బసివిని దురాచార వ్యవస్థను రూపుమాపేందుకు నడుం బిగించిన ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, నింధితులకు శిక్షపడేలా పోలీసులు విధులు చేస్తుండటం ఒక ఎత్తయితే.. సమాజంలో నిర్లక్ష్యానికి గురై వారిని ఆదుకోవాలనే సంకల్పం కూడా మరో ఎత్తు. జిల్లా పోలీసు శాఖ ఈ ఏడాది సేవలు అందిస్తోంది. గౌరవ డిజిపి ఆదేశాల మేరకు జోగినిలు, బసివినిలకు చేయూత, సేవ లందించాలని కృషి చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 270 మంది ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్నట్లు గుర్తించి, ఎస్ఆర్ఐటిలో మెడికల్ క్యాంపు నిర్వహించామన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో 26 మందికి కంటి ఆపరేషన్లు చేయించామన్నారు. ప్రతి నెలా జోగినీలకు రూ.3వేల పెన్షన్ స్కీం అందజేయాలని ఏపిప ఆర్డిటి వారిని విజ్ఞప్తి చేశ్వారు. వీరి పిల్లలు విద్యాభివృద్ధికి దోహదపడాలని కోరారు. విశాల ఫెర్రర్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతుండటం, మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండటం ముదావహం. జోగిని, బసివినులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. వారి పిల్లల భవిష్యత్తు కల్పించాలని కోరుతున్నారు. సమాజం నుంచి ఛీత్కారాలు పొందామంటున్నారు. పిల్లలను పాఠశాలలో చేర్పించడం, పిల్లల పెళ్లిల్లు, వారి కాపురాలు విషయాలలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ వ్యవస్థను రూపు మాపేందుకు అందరూ నడుం బిగించాలనానరు. 1988లో చేసిన చట్టం వీరికి కొంత వరకు దోహదపడుతుందన్నారు.



నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎస్పీ పక్కీరప్ప, విశాల ఫెర్రర్

జిల్లాలో జోగినీలు, బసివినీలు, దేవదాసీలు సుమారు వెయ్యిమందిని గుర్తించామన్నారు. వీరిలో 640 దాకా చనిపోయిన వారు, వలస వెళ్లిన వారు ఉన్నారన్నారు. ఈ రజు 220 మందికి నిత్యాసర సరుకులు అందజేశా మన్నారు. అదే విధంగా వీరితోపాటు ఇంటి పెద్ద దిక్కులను కోల్పోతున్న రైతు కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. ఎకాలజీ విభాగం ద్వారా అర్హులైన వారికి సహాయం అందిస్తామ న్నారు. మూఢ నమ్మకాలు, దురాచారాలు పార్రద్రోలాలని, పిల్లల విద్య, అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలన్నారు. అదే విధంగా ఆర్థికంగా ఎదగాలని, జోగినీ, బసివినీ, దేవదాసి వ్యవ స్థలు రూపు మాపేలా ప్రతి ఒక్కరూ సహకరిం చాలన్నా రు. జోగినిల, బసివినుల సంఘం జిల్లా అధ్యక్షులు వన్నూరమ్మ మాట్లాడుతూ.. అనేక సమస్యలతో మగ్గు తున్న మాకు జిల్లా ఎస్పీ పక్కీరప్ప చేయూతనందిం చడం కృతజ్ఞతనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జె.రామమోహనరా వు, ఇ.నాగేంద్రుడు, హనుమంతు, ఆర్డిటి ప్రతి నిధులు శ్రీనివాసులునా యుడు, రఫిక్, రాజశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణవేణి, నాగప్పలు, మీనాక్షమ్మచారిటబుల్ ట్రస్టు ప్రతినిధి రమణ, జోగిని, బసివినుల సంఘం జిల్లా అధ్యక్షులు వన్నూరమ్మ, డిఎస్పీలు ఆర్లి శ్రీనివాసులు, ప్రసాద్‌రెడ్డి, సిఐలు విశ్వనాథచౌదరి, చక్రవర్తి, ఇందిర, విజయభాస్కర్‌గౌడ్, రవిశంకర్‌రెడ్డి, కత్తి శ్రీనివాసులు, రాము, దేవానంద్, జిల్లా పోలీసు అది కారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాక ర్‌రెడ్డి, ఎస్పై సుధాకర్‌యాదవ్, ఆయేషాభాను, సులోచన, ఆర్ఎస్ఐలు రాజశేఖ ర్‌రెడ్డి, ప్రదీప్‌సింగ్, జిల్లాలోని జోగినిలు, బసివినుల ఆత్మహత్య చేసుకున్న రైతన్నల కుటుంబాలు, గ్రామ/వార్డు సచివాలయాల మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను అరికట్టండి-ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తి చేయండి కలెక్టర్ నాగలక్ష్మీ

బ్రహ్మసముద్రం అక్టోబర్ 26 ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని ప్రజావైద్యశాలను జిల్లా కలెక్టర్ యస్ నాగలక్ష్మి అకస్మిక తనికీ చేశారు.హస్పెటల్‌కు మంజూరైన నాడునేడు పనులకింద విడుదలైన నిధులకు సంభందించి ఎంతవరకు పనులు జరిగాయాన్నదానిపై విచారించారు కంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడంలేదని చెప్ప గా వెంటనే చర్యలు తీసుకొనేలా చూస్తానని అన్నారు.అనంతరం సచివా లయం ఎఈన్‌యంలతో మాట్లాడిన కలెక్టర్ గ్రామస్థాయిలో ఇంటింటికి వెళ్ళి వైద్యసేవలు అందించాలని అన్నారు మండలంలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే అపాల్సిన భాధ్యత మనందరిపైవుందని అన్నారు.అనంతరం హాస్పెటల్‌ను పరిశీలించి ఇక్కడికి వచ్చిన ప్రజలకు అవసరమైన వైద్యం అందేలా మందులు సమకూర్చుకోవాలని తెలిపారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగావున్న కాలనీ వాసులు తమ ఇళ్ళపై 11కేవి వైర్‌వున్నం దున ప్రమాదాలు జరగొచ్చని లైన్‌ను మార్చాలని విన్నవించుకొన్నా రు.అనంతరం చెత్తనుండి సంపద తయారీ కేంద్రంను పరిశీలించిన కలెక్టర్ గ్రామాలలో చెత్త ఎక్కడాలేకుండా గ్రీన్ అంబాసిడర్‌లు చూడాలని తెలిపారు. అనంతరం నూతన సచివాలయపనులను పరిశీలించి భవనాల నిర్మాణ విషయంలో మిగ తా మండలాలకంటే తక్కువగా పనులు జరుగుతున్నాయని అన్నారు.పనులు చేయడానికి కంట్రాక్టర్‌లకు బిల్లులు సరిగా రావడంలేదని సిమెంట్ అందక పనులు అలసయం అవుతున్నట్టు అధికారులు తెలిపారు.అనంతరం ఎరడికెర గ్రామంలో జరుగుతున్న నాడు-నేడు ఫేస్-2 పనులను పరిశీలించి పనులలో నాణ్యతను పాటించాలని అన్నారు.ఎన్ ఆర్‌జియస్‌కింద ఎరడికెర గ్రామంలో కోటి రుపాయలతో సీసీరోడ్డుపనులు సగంవరకు చేశాము మిగతాది చేయ డానికి సిమెంట్ రావడంలేదని చెప్పగా సమస్య పరిష్కారానికి రెండు నేలలు పడుతుందని అన్నారు.



హాస్పెటల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్



మధ్యహ్నా భోజనంను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతరం అంగన్‌వాడి కేంద్రంను తనికీచే శారు పిల్లలకు అందుతున్న పోషికాహారంను పిల్లలకు అందిస్తున్నారాని అడిగి తెలుసుకొన్నారు. పాఠశాలలో మధ్యహ్న భోజనంను పరిశీలించిన కలెక్టర్ వంటచేసినవారిని మెచ్చు కొన్నారు. అనంతరం ఎరడికెర సచివాల యంను తనికీ చేసిన కలెక్టర్ ప్రజల కు సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకోన్నారు సచివాలయాలలో బయోమెట్రిక్ అటనెన్స్ తక్కువగా వుందని మధ్యహ్నాం సమయంలో ఎవరూలేకుండా వున్నట్టు సమాచారం వు ందని బయోమెట్రిక్ విషయంపై ఎంపిడీఓ భాధ్యతతీసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం భైరవానితిప్ప ప్రాజెక్ట్‌కుడికాలువ ద్వారా నీటిని విడుదల చేస్తుండటంవల్ల పంట పోలాలలో నీరుచేరి భూములు పాడైపోతున్నాయన్న రైతుల అవేదనను విన్న కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోని న్యాయం చేస్తానని తెలిపారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే మన ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి

తలుపుల, అక్టోబర్ 26 ,ప్రభాతవార్తః

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా మన మున ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు.బుదవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా తలుపుల మండలం బట్రేపల్లి పంచాయితీ పరిదిలో గల బట్రేపల్లితో పాటు మూలపల్లి, మామిళ్ళవారిపల్లి గ్రామాలలో గడప గడప కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డికి మహిళలు పూలమాలలు,మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటూ,ప్రజలు పొందుతున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందచేసి ప్రజలకు నిజమైన,అభివృద్ధి, సంక్షేమాన్ని చూస్తున్నారని, అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు.మన ముఖ్యమంత్రి తన సుదీర్ఘమైన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 95శాతం హామీలను నేరవేర్చారన్నారు.తాము చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విదంగా లబ్ది చేకూరుతున్నాయో తెలుసుకునేందుకే గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంకా ఏమైనా సమస్యలుంటే అక్కడిక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు. కొంతమంది ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్ళగా వెంటనే అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. ప్రజలకు, ప్రభుత్వానికి సంభందాలు నెలకొల్పి జనరంజక పాలన మన ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలకు చేరవేస్తు న్నామన్నారు.ముఖ్యంగా పేదరికాన్ని దూరం చేసేందుకే ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు.ప్రజలు 2019 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే 2024లో ఇస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎస్, యండీ. ఇస్మాయిల్,సర్పంచ్ వెంకటనారా యణ,ఎంపిపి రఫినాయక్,యంపీటీసీ జయంతి,సర్ప ంచులు శ్రీరామిరెడ్డి, షేక్షావలి,మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి. సూర్యనారా యణరెడ్డి, ఫయాజ్ అహమ్మద్,మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి,కుర్లి శివారెడ్డి, గిరిదర్‌రెడ్డి,టీచర్ టోపి రమణ,ప్రభు,గోపాల్‌రెడ్డి మౌళా,వివేకానందరెడ్డి క్రిష్ణారెడ్డి, లోకనాథరెడ్డి,కాలేజి కమిటి చైర్మన్ ఆంజి తదితర నాయకులు,కార్యకర్తలు వివిదశాఖల అదికారులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడుతున్న ఎమ్మెల్యే

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్నతోనే సాధ్యం

### - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

గోరంట్ల, అక్టోబర్ 26 ప్రభాతవార్త

గోరంట్లలోని 1వవార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ ఆధ్వర్యంలో కెంపుల కాంప్లెక్స్, ప్రభుత్వాసుపత్రి ఎదురుగా, మోహన్‌రావుకాలనీ, చౌడేశ్వరికాలనీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం వేరుశనగ వాముల వద్ద వృద్ధులను వారి యోగక్షేమాలు తెలుసు కుంటూ ఫించన్లు, అమ్మఒడి, తదితర సంక్షేమ పథకాలపై ఇంకా ఏమైనా సమస్యలు వుంటే సత్వర పరిష్కారం అందచే స్తామని వారికి హామి ఇస్తూ డ్రైనేజి, రోడ్లు, విద్యుత్ సమస్య సత్వర పరిష్కా రం చేస్తామని హామి ఇస్తూ గడపగడపకు కార్య క్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. అదేవిధంగా 1వవార్డులోని ఆంజనేయస్వామికాలనీలో డ్రైనేజి సమస్య ఎక్కువగా వుందని ప్రజలు తెలపగా ఆయన స్పందించి సత్వర పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్‌పంచాయతీ సర్పంచు సరోజా నాగేనాయక్, ఉపసర్పంచు రాజారెడ్డి, స్థానిక నాయకులు, వైసిపి యువజన సంఘంనాయకులు నరసింహారెడ్డి (అలియాస్ సమర), చిన్నపరెడ్డి, వెంకటరెడ్డి, ఎంపిపి ప్రమీల, మండల కన్వీనర్ లక్ష్మి న్ నరసప్ప, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మ న్ పోతుల రామకృష్ణారెడ్డి, జెడ్‌పి కోఆప్షన్ స భ్యులు డాక్టర్ బాష, మం డల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ జబ్బార్, వైస్ఎంపిపి నాగభూషణంరెడ్డి, వార్డు సభ్యులు చిట్టా శాంతి తులసికుమార్, అతావుల్లా, రంగారెడ్డి, సేవాదళ్ సభ్యులు మిక్చర్ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్, తహశీల్దార్ రంగనాయకులు, ఎంపిడిఒ రఘునాథగుప్తా, ట్రా న్స్‌కో ఏఇ శ్రీనివాసులు, ఏపిఎం నారాయణ, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

## సిపిఐ నాయకుడు ఆర్ఎన్.మల్లారెడ్డి - నేడు అంత్యక్రియలు

యాడికి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

యాడికి మండల సిపిఐ నాయకుడు ఆర్ఎన్.మల్లారెడ్డి (96) బుధవారం ఉదయం యాడికి మండలంలోని వి.కొట్టాలపల్లి గ్రామంలో మృతి చెందారు. ఈయన మృతదేహానికి గురువారం ఉదయం 9 గంటలకు వి.కొట్టాలపల్లి గ్రామంలోనే అంత్యక్రియలు జరగనున్నాయి. ఆర్ఎన్.మల్లారెడ్డి ఎన్నో ఏళ్లుగా కమ్యునిస్టు పార్టీలో పనిచేశారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు. సీపీఐ తరుపున ఎక్కడ సభలు, సమావేశాలు జరిగినా అందులో పాల్గొని తనదైన శైలిలో పాటలుపాడి కార్యకర్తలను ఉత్తేజ పరిచేవారు. స్వాతంత్ర్య సమరయోధుడు వి.కె.ఆదినారాయణరెడ్డి స్పూర్తితో వేములపాడు మాజీ సర్పంచు వి.కె.వెంకటరామిరెడ్డితో కలిసి వివిధ సభలు, సమావేశాల్లో పాల్గొని రైతుల సమస్యలపై పోరాడారు. రాయలసీమకు కృష్ణ జలాలు మళ్లించాలని సీపీఐ చేసిన పోరాటాల్లో, ఆందోళన కార్యక్రమాల్లో పనిచేశారు. యాడికి మండల సీపీఐ నాయకులు ఆర్ఎన్.మల్లారెడ్డి మృతి పట్ల సిపిఐ జిల్లా నేతలు జగదీష్, జాఫర్ తదితరులు సం తాపం వ్యక్తం చేశారు. ఆర్ఎన్. మల్లారెడ్డి సిపిఐ సభల్లో పాల్గొని పాటలు పాడి కార్య కర్త లను చైతన్య పరిచేవారని ఆయన మృతి పార్టీకి తీరని లోటని వారు విచారం వ్యక్తం చేశారు. ఆర్.ఎన్. మల్లారెడ్డి మృతి పట్ల వేముల పాడు మాజీ సర్పంచు వికె. ప్రదీప్, గుత్తి గేట్ కళాశాల యాజ మాన్యం వేరు వేరు ప్రకటనల్లో సంతాపం వెల్లబుచ్చి మల్లారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు.



సిపిఐ నాయకుడు ఆర్ఎన్ మల్లారెడ్డి (ఫైల్‌ఫోటో)

## నవంబర్ 15లోపు బేస్‌మట్టం కూడా వేసుకోని గృహాలు, పట్టాలు రద్దు..!

### - స్పష్టం చేసిన జెడ్పీ సీఈఓ కె.భాస్కర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ జి.కేశవనాయుడు - అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలపై లబ్దిదారులకు అవగాహన సదస్సులు

ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణానికి మంజూరైన 2,147 గృహాల్లో ఇప్పటి వరకు 1,647 గృహాలకు సంబంధించి పునాదులు కూడా వేసుకోలేదని నవంబర్ 15వ తేదీ లోగా వారు కనీసం బేస్‌మట్టం వరకు అయినా నిర్మాణం చేపట్టకుంటే గృహాలతోపాటు వారి ఇంటి పట్టాలు కూడా రద్దు అవుతాయని జిల్లా పరిషత్ సీఈఓ కె.భా స్కర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ జి.కేశవనాయుడు స్పష్టం చేశారు. పట్టణంలోని స్థానిక కొలిమి, రాయంపల్లి లేఅవుట్లలో నూతనంగా ఏర్పాటవు తున్న జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలపై లబ్దిదారులకు అవగా హన సదస్సులు జరుగగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజర య్యా రు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ, హౌసింగ్ పీడీలు మాట్లా డుతూ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన మౌళిక సదు పాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని ఇళ్లు నిర్మించుకోండని పదే పదే సూచిస్తున్నా స్పందన లేకపోవడం దారుణమన్నారు. నవంబర్ 21న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సం దర్భంగా జిల్లా వ్యాప్తంగా సామూహిక గృహ ప్రవేశాలు జరుగనున్నాయని ఆలోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవా లన్నారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను సాకారం చేయా లన్న బృహత్తరమైన లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి నేతృ త్వంలోని వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టిందన్నారు. అయితే పట్టాలు పొంది, ఇళ్లు మంజూరు అయిన లబ్దిదారు లు మాత్రం పదే పదే చెబుతున్నా ఉదాశీనంగా వ్యవహరి స్తున్నారని ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు మీ వద్దకే వస్తున్నారన్నారు. కోర్టులో పెండింగ్‌లోవున్న పట్టాలు కూడా త్వరలోనే లబ్దిదా రులకు అందించి ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకున్నవారు వాటిని సీఎం జన్మదినం నాటికి పూర్తి చేసుకోవాలని, ప్రారంభించుకోని వారు వెంటనే ప్రారంభించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలు వురు లబ్దిదారులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.డి .అమృత్ రాజ్, తహశీ ల్దార్ ఎస్.బ్రహ్మయ్య, హౌసింగ్ డీఈఈ హనుమప్ప, ఏఈ శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ గురుమూర్తి, వైకేపీ ఏపీఎం శివయ్య, ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వ తమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ జి.కేశవనాయుడు



సమస్యలను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వ రరెడ్డి దృష్టికి తీసుకెళుతున్న లబ్దిదారులు

## పోలీసు ఆయుధాలపై విద్యార్థులు అవగాహన కలిగిఉండాలి

### - అడిషనల్ ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్ - ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ప్రారంభం

పుట్టపర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

విద్యార్థిదశ నుండే పోలీసు ఆయుధాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. శ్రీసత్యసాయి జిల్లా ఆవిర్భవించిన అనంతరం మొట్ట మొదటి సారిగా జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ఎస్‌పి కార్యాలయంలో వారోత్సవాలను నిర్వహిస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా బుధవారం నాడు పోలీసు జవాన్లు వినియో గించే ఆయు ధాలను ప్రదర్శనకు ఉంచి వాటి గురించి విద్యా ర్థులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లా డుతూ, పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్ర మంలో అందరూ పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు. సమాజ భద్రత, దేశ రక్షణ కోసం జవాన్లు వినియోగించే ఆయుధాలపై భావిభాతర పౌరులైన విద్యార్థులు తప్పనిసరిగా వాటి గురించి తెలుసు కోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 1959 అక్టోబర్ 21న సిఆర్‌పిఎస్ జవాన్లు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లధక్ అక్షయిచిన్ వద్ద చైనా సైనికులను ప్రతిఘ టిస్తూ చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి అసువులు బాసిన అమరులను స్మరిం చుకొని వారికి నివా ళులర్పించారు. సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు స్మారకోత్సవాలు నిర్వహిం చడం జరుగుతోం దన్నారు. పోలీసులు విధుల్లో వాడే ఆయుధాలు, పరిక రాలు, బాధ్యతలు, శాంతి భద్రత నిర్వాహణ తదితర అంశాలను తెలుసుకో వడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యశించి, క్రమశిక్షణ అలవ ర్చుకొని భారత జాతి కీర్తి కోసం పాటు పడే విధంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పోలీసు ఆయుధాలను ప్రదర్శించారు. 22 రైఫిల్, 410 మస్కె ట్, 303 రైఫిల్, 762 ఎంఎం ఎస్ఎల్ఆర్, ఎ.కె.47, 5.56 ఎం.ఎం. (ఇన్సాస్), 12బోర్ పంప్ యాక్షన్ గన్, 9 ఎంఎం. కార్బన్, 380 రివాల్వ ర్, 9 ఎం.ఎం.పిస్టోల్, 9 ఎం.ఎం.గ్లాక్, వి.ఎల్. పిస్టోల్, ప్రొజెక్టర్ ఫైరోటె క్, ఎల్.ఎం.జి., 51 ఎం.ఎం.మోటారు, హెచ్.ఇ.36 గ్రెనేడ్, యాంటీ రైట్‌గన్స్, గ్యాస్‌గన్, రోబోటెక్ (బాడీ ప్రొటెక్ట ర్), సేవాదళ్ డ్రస్, ఫైబర్ లాఠీ, బాడీ ప్రొటెక్టర్, స్టోన్‌గార్డు, హెల్మెట్, కేన్ లాఠీ, బుల్లెట్ ప్రూఫ్‌జా కెట్, హెవీ, మీడియం, లైట్.. డే, నైట్ విజన్ బైనా క్యులర్‌లు, జి.పి.ఎస్, మెగాఫోన్, లెటర్‌బాంబు డిటెక్టర్, ప్యాకెట్ స్కానర్, డిఎస్ఎండి, హెచ్‌హెచ్ఎండి, ఎన్ఎల్‌జెడి, నార్కో డిటెక్షన్ కిట్, పలిరే యు.వి.లైట్, క్లూస్ టీం, డస్ట్ ఫుట్ ప్రింట్‌లిఫ్టర్, ఎల్‌హెచ్ ఎంఎస్, బాడీ వోన్ కెమెరాలు, ఫిన్స్(ఫింగర్ ప్రింట్, ఐడెంటిఫికేషన్ నెట్‌వర్కింగ్ సిస్టం) డ్రోన్ కెమెరాలు, డిఎఫ్ఐడి బాంబు రింగ్, డాగ్ బృందాలు తదితర వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పితో పాటు ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, డిఆర్ ఆడ్మిన్ ఆర్ఐ టైటాస్, హోం గార్డు ఆర్ఐ శ్రీశైలం రెడ్డి, ఎంటిఓ నారాయణ, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ చంద్రశేఖర్, ఇతర ఎఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆయుధాలపై అవగా హన కల్పిస్తున్న ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్



పోలీసు అవమరవీరుల గురించి విద్యార్థుల కు, ప్రజలకు వివరిస్తున్న ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్

## ఇంటింటికి సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలియచేశారు. అలాగే ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తాగునీటి సమస్య వుందని తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయనకు తెలియచేశారు. అదేవిధంగా కాలనీలో విద్యుత్ స్తంభాలు లేవని రాత్రి సమయంలో వీధిలైట్లు లేక చాలా ఇబ్బందులు పడు తున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొ చ్చా రు. దీంతో ఎమ్మెల్యే అధికా రులను పిలిపించి రేపటి లోగా సమస్య ప రిష్కరించాలని ఆదేశించారు. దీంతో అధికారులు స్పందిస్తూ సమస్య వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యేకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి రమ ణమ్మ, ఎంపిటిసి రవి కుమార్, ఇతర శాఖల అధికారులు, వైకాపా నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం

### - ఏవిఎస్ఎస్ జెఎసి నేతలతో ఏపిరాష్ట్ర అధ్యక్షులుసోము వీర్రాజు - పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యంచేసిన టీడీపీకి మద్దతుగా అమరావతి రాజధాని ఎలా ఆమోదిస్తారని నిలదీసిన జెఎసి

అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

శ్రీభాగ్ ఒడంబడిక మేరకు రాయలసీమలోని కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగాఉందని ఏపి రాష్ట్ర బిజెపి చీఫ్ సోము వీర్రాజు స్పష్టం చేశారు. బుధవారం అనంతపురం పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనను అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి ఉమ్మడి అనంతపురం జిల్లాజాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) నేతలు స్థానిక ఆర్ అండ్‌బి అతిథి గృహంలో కలిసి, రాష్ట్ర అభివృద్ధి, రాయలసీమ అభివృద్ధిపై బిజెపి కట్టుబడి ఉండాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు స్పందిస్తూ రాయలసీమ అభివృద్ధిపై బిజెపి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అందులో భాగంగా కర్నూల్లో హైకోర్టు ఏర్పాటు చేస్తామని, ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు తీర్మానం చేసి, ఆ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదించనట్లయితే ఫెడరల్ విధానంలో హైకోర్టును ఏరాప్టఉ చేసేందుకు వీలవుతుందన్నారు. అలాగే రాయలసీమలో జాతీయ రహదారుల అభివృద్ధి, విమానాశ్రయం ఏర్పాటు, రైల్ కం బ్రిడ్జి నిర్మాణాలు వంటి అనేక అభివృద్ధి నులను కేంద్ర చేస్తుందని ఇందుకోసం నిధులను కూడా కేటాయిస్తుందని అన్నారు. రాష్ట్రాలు కేంద్రానికి చెల్లిస్తున్న పన్నుల్లో 50 శాతం తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్నామని మరో 25 శాతం నిధులు డీజిల్, పెట్రోల్ వంటి వాటి కోసం కేటాయిస్తున్నామని మిగిలిన 25శాతం నిధులతోనే దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీప్ర భుత్వం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సోము వీర్రాజులు కలిసి వారిలో ఉమ్మడి అనంత పురం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఆలూరు రామిరెడ్డి (సీనియర్ న్యాయవాది), కో కన్వీనర్ సి.హనుమన్న(న్యాయవాది), కోర్ కమిటీ సభ్యుల్లో రైతు సంఘం నాయకుడు శ్రీనివాసరెడ్డి, కె.శ్రీనివాసులు, న్యాయవాది శివకుమార్, సీనియర్ జర్నలిస్టు కెపికుమార్, యోగ టీచర్ కృష్ణవేణి, నిరుద్యోగ పోరాట సమితి, రాష్ట్ర అధ్యక్షులు టిపి.రామన్న, సభ్యులురెడ్డప్ప, కృష్ణ, శివకుమార్ తదితరులు ఉన్నారు.



సోము వీర్రాజుతో మాట్లాడుత్ను జెఎసి నాయకులు

## పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నల్లచెరువు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రక్కన విజయ్ నెట్ సెంటర్‌లో పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఉచిత ఓటర్ నమోదు కేంద్రాన్ని బుధవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లచెరువు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రంలో మండల పట్టభద్రుల మరియు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2023 మార్చినెలలో జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎన్నికలలో వైకాపా బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మరియు పశ్చిమ రాయలీసీమ ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డి ఇరువురికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి తోటి వారితో వేయించి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, బిసి కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర శంకర్, సర్పంచ్‌లు శ్రీనాథ్‌రెడ్డి, యూసఫ్, ఎంపిటిసిలు భాస్కర్‌రెడ్డి, రఫీ, కోఆప్షన్ బట్టి హైదర్‌వలి, సింగిల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, మాజీ ఎం పిటిసి రమణ, మాజి సర్పంచ్ అక్బర్, హరినాథ్‌రెడ్డి, శివ శంకర, బావాజీ, హరినాథ్‌రెడ్డి, జాషువానాయక్, రఫీ, హరినాథ్‌రెడ్డి, విజయ్ తదితర వైసిప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటర్ నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి